క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దాతలు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి స్థానికులైన రాజశేఖర్, రవీంద్ర బ్రదర్స్ రూ.50 వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఈ మేరకు ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్‌కు విరాళం అందించారు. తల్లిదండ్రులు చౌదరి ప్రసాదరావు, వరలక్ష్మి జ్ఞాపకార్థం అన్నదాన ప్రసాదాన్ని భక్తులకు అందజేయాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ద్వారపు అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో గల సత్యసాయి బృందావనంలో సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలలో భాగంగా ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు పి.మాలతి, సింధూర, అనిత, పి.క్రాంతి, నర్సింగరావు పాల్గొని రక్త పరీక్షలు, సుగర్, బీపీ, నేత్ర, న్యూరో, గైనకాలజీ పరీక్షలు నిర్వహించారు. సుమారు వంద మంది ఈ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. బి.కృష్ణారావు, డోకి జనార్దనరావు, పి.నాగేశ్వరరావు, బోయిన నర్సింహమూర్తి, బి.అప్పారావు, జిల్లా యూత్ ఇన్‌చార్జి శివ, ప్రమీల, సుజాత, దివ్య, టి.మణి, కన్వీనర్ ఎ.ప్రసాద్‌రావు, అనేక మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

జీజీవలసలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

లావేరు: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా జీజీవలస గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇజ్జాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం చేశారు. రిటైర్డు ఎంపీడీవో పీవీ రత్నం, బీజేపీ నాయకులు పతివాడ అప్పలనాయుడు, ఇప్పర్తి ఆదెయ్య, ఇప్పిలి శ్రీను పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



విన్నర్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఈశ్వరరావు

రణస్థలం: క్రీడలు విలువైన జీవిత పాఠాలను నేర్పుతాయని ఎస్‌ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ చైర్మన్ నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ఎస్‌ఈఆర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏపీఎఫ్‌ఏ) సంయుక్త నిర్వహణలో భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా మోదీ కప్ ఫుట్‌బాల్ లీగ్ టోర్నమెంట్‌ను పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఎస్‌ఈఆర్ స్కూల్ డైరెక్టర్ ఎస్.తేజ, ఏపీఎఫ్‌ఏ వైస్ ప్రెసిడెంట్ ముని శ్రీనివాస్ పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. ఈ ఈవెంట్‌లో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, పాడేరు జిల్లాలకు చెందిన నాలుగు జట్లు తలపడ్డాయి. విశాఖ జట్టు చాంపియన్‌గా నిలవగా.. రన్నరప్‌గా విజయనగరం జట్టు నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు చైర్మన్ ఈశ్వరరావు మెమెంటోలు, పతకాలు అందజేశారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ

జి.సిగడాం: ఎందువ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నక్క శశిభూషణనాయుడు కుమారై సాయిప్రసన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా.. అదే గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉగ్యోగి కింజరాపు జగన్‌మోహన్ అనారోగ్యం బాధపడుతున్నారు. వీరి కుటుంబాలను పార్టీ నాయకులు కంది ఈశ్వరరావు, సాయికిరణ్, పాగిరి రాము ఆదివారం పరామర్శించారు.

జోరుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

జి.సిగడాం: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే మండలంలో జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా పెంట గ్రామంలో వైద్య సిబ్బంది ఆదివారం ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టారు. వైద్యాధికారులు పొన్నాడ హరితాశ్రీ, యశ్వంత్, సీహెచ్‌వో శివప్రసాదరావు, సూపర్‌వైజర్లు పేడాడ సత్తిరాజు, భాస్కరరావు, ఏఎన్‌ఎం భవాని, ఎంఎల్‌ఎస్‌పీ సుభాషిని తదితరులు సర్వేలో పాల్గొన్నారు.

మార్కెట్‌కు చవితి కళ



పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న భక్తులు



కొబ్బరి కాయలు కొనుగోలు చేస్తూ..



విగ్రహాలు కొనుగోలు చేస్తున్న భక్తులు



పూలు కొనుగోలు చేస్తున్న భక్తులు



పత్రి కొనుగోలు చేస్తూ..



ఆటోలో వినాయ విగ్రహం తరలిస్తూ..

వినాయక చవితి సందర్భంగా పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో మార్కెట్ కళకళలాడింది. గణపతి విగ్రహాలు, పూజా సామగ్రి కోసం పట్టణ వాసులతో పాటుగా చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు రావడంతో రద్దీ నెలకొంది. కళింగరోడ్డు నుంచి పెద్ద మార్కెట్‌కు వెళ్లే రహదారి, ఇల్లీసుపురం వద్ద గల రైతు బజారు జనాలతో కిటకిటలాడాయి. గణపతి విగ్రహాలు రూ.30 నుంచి రూ.500 వరకు విక్రయించారు. తొమ్మిది రకాల పండ్లు రూ.60 నుంచి రూ.110 విక్రయించారు. పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న కుమ్మరవీధి, మహిళా కళాశాల పక్కన ఉన్న కుమ్మరివీధులు ఉత్సవ కమిటీ సభ్యులతో కళకళలాడాయి. వినాయక విగ్రహాలను తీసుకెళ్లేందుకు వచ్చినవారితో సందడిగా మారింది.

– శ్రీకాకుళం కల్చరల్



పాలవెల్లి కొనుగోలు చేస్తూ..

మట్టి వినాయకుడినే పూజిద్దాం



తయారు చేసిన గణపతి విగ్రహాలను చూపిస్తున్న విద్యార్థులు



శ్రీకాకుళం అర్బన్: వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం న్యూకాలనీ: మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



శ్రీకాకుళం న్యూకాలనీ: మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎంహెచ్‌స్కూల్ పూర్వ విద్యార్థులు



శ్రీకాకుళం కల్చరల్: మట్టి వినాయకులతో చిన్నారులు



ఎచ్చెర్లక్యాంపస్: మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం న్యూకాలనీ: విశాఖ స్కూల్‌లో మట్టిబొమ్మలు తయారుచేసిన బాలబాలికలతో పాఠశాల చైర్మన్ డాక్టర్ మధుసూదన్

శ్రీకాకుళం అర్బన్: పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ప్రతిఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని సూర్య మహల్ కూడలి వద్ద ధర్మశాస్త్ర సన్నిధానం ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బరాటం సంతోష్ ఆర్థిక సౌజన్యంతో 5 వేల మట్టి వినాయక ప్రతిమలతో పాటు 5 వేల వినాయక వ్రతకథా పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, అయ్యప్ప గురుస్వాములు, ట్రస్టు సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం నగరంలో అంబేడ్కర్ జంక్షన్ వద్ద జిల్లా బీజేపీ నాయకులు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. అలాగే శ్రీకాకుళం నగరంలోని 1994–95లో ఎంహెచ్‌స్కూల్‌లో టెన్త్ క్లాస్ చదువుకున్న విద్యార్థులు వైఎస్సార్ సర్కిల్ వద్ద మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే శ్రీకాకుళంలోని విశాఖ స్కూల్‌లో విద్యార్థులు మట్టిబొమ్మలు తయారుచేశారు.

లాఫింగ్ క్లబ్‌లో మట్టి వినాయకుల తయారీ పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాతశ్రీకాకుళంలో గల చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు మట్టి వినాయకుల తయారీ పోటీలు జరిగాయి. 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిమలను బాగా తయారుచేసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. క్లబ్ నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, నటుకుల మోహన్, నిక్కు హరిసత్యనారాయణ, సాయి ప్రసాద్, ఎల్.దీప్తి పాల్గొన్నారు.

మట్టిగణపతినే పూజించాలి

రణస్థలం: మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించాలని రణస్థలం గ్రంథాలయ అధికారిణి పి.వరలక్ష్మి అన్నారు. ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే దినపత్రికల పఠనం, కథలను చదివించారు. పిల్లలతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించారు.

వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

లావేరు: వినాయక చవితి ఉత్సవాల కోసం గ్రామాల్లో యువకులు ఏర్పాట్లు చేశారు. మండపాల్లో ప్రతిష్ఠించేందుకు విగ్రహాలను ఆదివారం గ్రామాలకు వాహనాల ద్వారా తరలించారు. మండపాలను అందంగా తీర్చిదిద్దారు.

మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం గ్రామంలో ఆదివారం భజరంగదళ్ సభ్యులు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతిఒక్కరూ మట్టి గణపతిని పూజించాలన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో భాద్రపద పూజలు



సూర్యనమస్కార పూజలు చేయించుకుంటున్న భక్తులు



ధర్మాన సుశ్రీకి ప్రసాదాలను అందజేస్తున్న ఈఓ హరిసూర్యప్రకాష్

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామికి భాద్రపద మాస ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించి స్వామిని దర్శించుకున్నారు. ఆరోగ్యం కోసం సూర్యనమస్కార పూజలు చేయించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, అంతరాలయంలో స్వామి దర్శనాలకు, పూజలకు ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు కోడలు ధర్మాన సుశ్రీ తొలిసారిగా తన కుమారుడితో ఆదిత్యుని దర్శనానికి వచ్చారు. వీరికి ఆలయ పాలకమండలి సభ్యుడు మండవిల్లి రవి, ఈఓ వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు శంకరశర్మలు స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు.

సమాజ సేవలో క్లబ్‌ల పాత్ర కీలకం

- వాసవీ క్లబ్ టీటీటీడబ్ల్యూ ట్రైనీ శ్రీదేవి



మాట్లాడుతున్న శ్రీదేవి

శ్రీకాకుళం అర్బన్: సమాజ సేవలకు అంతర్జాతీయ క్లబ్‌లైన రోటరీక్లబ్, వాసవీ ఇంటర్నేషనల్ క్లబ్ వంటి క్లబ్‌లు ముందంజలో ఉంటాయని వాసవీ క్లబ్ టీటీటీడబ్ల్యూ ట్రైనీ పొట్ట శ్రీదేవి అన్నారు. శ్రీకాకుళంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో ఆదివారం వాసవీ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు పి.గాయత్రి, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎ.సతీష్ సూచనల మేరకు క్లబ్‌ల గూర్చి శ్రీదేవి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్‌ల ఏర్పాటు, నిర్వహణకు నిధులు ఏవిధంగా సమకూర్చుకోవాలి, సమాజ సేవలో క్లబ్‌లు పోషిస్తున్న పాత్ర, క్లబ్‌లలో సభ్యులను ఏవిధంగా చేర్చుకోవాలి, క్లబ్‌లను ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలి, క్లబ్‌లు చేస్తున్న సేవలను ప్రజలకు ఏవిధంగా వివరించాలి తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు యెరుకోల మురళీమోమహనరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే గుర్తింపు పొందిన అతిపెద్ద సేవా సంస్థ రోటరీక్లబ్ అని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ముఖ్య ఉద్దేశం.. శాంతిని కాంక్షించడమన్నారు. రోటరీ క్లబ్ తరఫున పోలియో నిర్మూలనకు కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు కింతలి నాగేశ్వరరావు, డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, ఎం.ఆర్.కె.దాస్, షావుకారు నాగేశ్వరరావు, వాసవీ క్లబ్ ప్రతినిధి పి.ఈశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోదీ పుట్టినరోజు



ఉమామహేశ్వరరావును అభినందిస్తున్న బీజేపీ రాష్ట్ర, జిల్లా శాఖ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళంలోని శ్రీ ఫంక్షన్ హాల్‌లో కేక్ కట్‌చేశారు. అలాగే విశ్వకర్మ జయంతి సందర్భంగా రూ.13వేల కోట్లతో 18 రకాల చేతి వృత్తి పని వారికి చేయూతనిచ్చే పీఎం విశ్వకర్మ కౌసల్ యోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు.

జిల్లా అధ్యక్షుడిగా బిర్లంగి బాధ్యతల స్వీకరణ..

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా రెండో పర్యాయం బిర్లంగి ఉమామహేశ్వరరావును ఇటీవలి రాష్ట్రశాఖ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి నియమించారు. ప్రధాని పుట్టిన రోజు సందర్భంగా ఆయన శ్రీ ఫంక్షన్ హాల్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర పదాధికారి పైడి వేణుగోపాలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవి బాబ్జీ పాల్గొన్నారు.

తీరం పరిశుభ్రత అందరి బాధ్యత



తీర ప్రాంతంలో వ్యర్థాలను తొలగిస్తున్న అధికారులు, గ్రామస్తులు

రణస్థలం: సముద్రతీర పరిశుభ్రత అందరిపై ఉందని తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ అన్నారు. కొవ్వాడ మత్స్యలేశం తీరంలో ప్రపంచ సాగర తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఆజాద్ కా అమృత మహోత్సవాల్లో భాగంగా స్వచ్ఛ సాగర్–సురక్షిత సాగర్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వాడ తీర ప్రాంతంలో ఇన్ కాయిస్ సంస్థ ఆధ్వర్యంలో అధికారులు, గ్రామస్తులు తీరప్రాంతంలో ఉన్న ప్లాసిక్, వ్యర్థాలు, గాజు సీసాలు సముద్ర తీరం నుంచి సుమారు 150 కేజీలు వేరు చేశారు. అనంతరం ఇన్ కాయిస్ సంస్థ అభివృద్ధి చేసిన సముద్ర యాప్ గురించి మత్స్యకారులకు, అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. తీర ప్రాంతాల సంరక్షణ, పరిశుభ్రత ప్రతిఒక్కరూ తమ కర్తవ్యంగా తీసుకుంటే భవిష్యత్ తరాలు క్షేమంగా ఉంటాయన్నారు. మత్స్యశాఖ డీడీ శ్రీనివాస్, ఏడీ గంగాధర్, కళింగపట్నం మెరైన్ పోలీస్ అధికారి ఎస్.గోవిందరావు, ఇన్ కాయిస్ ప్రతినిధి ఎస్.మణికంఠ, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎం.పాట్టివాడు, జిల్లా ఇన్‌చార్జి సూరాడ రాముడు, గ్రామ సర్పంచ్ అల్లిపల్లి రాముడు, కార్యదర్శి మైలపల్లి పట్టయ్య, సభ్యుడు అల్లిపల్లి అప్పన్న ఉన్నారు.

యువత సన్మార్గంలో పయనించాలి



విద్యార్థులతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: యువత, విద్యార్థులు సన్మార్గంలో పయనించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక సూచనల మేరకు చిన్నారికి చేదోడు కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాకుళంలోని బీసీ (బాయ్స్) వసతిగృహం విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నటుకుల మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు భావితరాలకు ఉన్నతులుగా ఉండాలని, మంచి పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు, సమాజానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకుని ఉన్నతస్థితికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ రాంగోపాల్, టూ టౌన్ కానిస్టేబుల్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతోనే విశ్వబ్రాహ్మణులకు గుర్తింపు



లావేరు: విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో పూజలు చేస్తూ..



విశ్వకర్మ విగ్రహాన్ని ఊరేగిస్తున్న కమిటీ సభ్యులు



విగ్రహ ప్రతిష్ఠ అనంతరం పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు



శ్రీకాకుళం క్రైమ్: విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు



శ్రీకాకుళం రూరల్: విశ్వకర్మ పూజలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

జి.సిగడాం: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే విశ్వబ్రాహ్మణులకు గుర్తించి లభించిందని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సింహాద్రి ధనుంజయాచారి అన్నారు. జి.సిగడాం–పొందూరు మార్గంలోని కంచికామాక్షి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయింతి వేడుకుల్లో ఆయన మాట్లాడారు. జి.సిగడాం, పొందూరు మండలాల సంఘం ప్రతినిధులు ఉన్నారు.

లావేరు: లావేరులోని శాఖాగ్రంథాలయంలో ఆదిపురుషుడు విశ్వకర్మ జయంతిని ఆదివారం నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు, విద్యార్థులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. గ్రంథాలయ అధికారి చంద్రోఖర్ విశ్వకర్మ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చంపాగల్లివీధిలో శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ పంచరాత్రి పూజా మహోత్సవం ఆదివారం ఘనంగా ప్రాంభమైంది. పట్టణంలోని శ్రీకామాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ విగ్రహాన్ని భారీ ఊరేగింపు జరిపి ప్రతిష్ఠాపన చేశారు.

శ్రీకాకుళం క్రైమ్: విశ్వకర్మను ప్రపంచ సృష్టికర్తగా పరిగణిస్తారని జిల్లా అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి అదనపు ఎస్పీ నివాళులర్పించారు. డీఎస్పీలు ఎస్.బాలరాజు, విజయ్‌కుమార్, శృతి, ఒకటో, రెండో పట్టణ సీఐలు ఎల్.సన్యాసినాయుడు, పప్పల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మండలం రాగోలులో విశ్వకర్మ జయంతి మహోత్సవాలను విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కలశారాధనంతో ఈ ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. రాగోలు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.